

# సూర్య

నేటి దినపత్రిక


www.suryaa.com



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

18 వ వసంతంలోకి

శనివారం 1 మార్చ్ 2025


## ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై

### జిల్లా కలెక్టర్ సమీక్ష

- పరీక్షల నిర్వహణ అన్ని ఏర్పాట్లు చేయాలి
- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- జిల్లాలో 54 పరీక్షా కేంద్రాలలో ఇంటర్ పరీక్షలు
- 122 పరీక్ష కేంద్రాలలో పదవ తరగతి పరీక్షలు
- సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు
- పరీక్షా కేంద్రాలలో వైద్య ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలి
- మార్చ్ 5 వ తేదీ నుండి మార్చ్ 25 వరకు ఇంటర్ పరీక్షలు
- మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వ తేదీ వరకు జరగనున్న పదవతరగతి పరీక్షలు

మిగతా 4లో








## గీతంలో సైన్స్ దినోత్సవ వేడుకలు

### : వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ కృష్ణ ఎల్లా





మిగతా 5లో

## పదవి విరమణ సర్వసాధారణం : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మెజార్ న్యూస్ ప్రతినిధి....జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఏవీఎస్ గా విధులు నిర్వహించిన కిషోర్ బాబు శుక్రవారం (ఈరోజు )పదవి విరమణ పొందారు. జిల్లా కలెక్టర్ కిషోర్ బాబుని శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగికి సహజమని గత 29 సంవత్సరాలుగా క్రమశిక్షణ, అంకితభావంతో సేవ చేసిన కిషోర్ బాబు గొప్ప వ్యక్తి అని కొనియాడారు.విధి నిర్వహణలో అందరి మన్ననలు పొందడంతో పాటు , ఉత్తమ సేవలు అందించారని తెలిపారు. సాధారణ ఉద్యోగ జీవితం నుండి మొదలై తన ప్రయాణం లో ఏవీఎస్ గా పదవి విరమణ పొందడం తన క్రమశిక్షణకు, పట్టుదలకు నిదర్శనం అని తెలిపారు.రానున్న రోజుల్లో అష్టైశ్వర్యాలు ఆరోగ్యంతో ఉండాలని తెలిపారు.డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు మాట్లాడుతూ కిషోర్ బాబు అంటేనే క్రమశిక్షణ అని, ఎవరిని నొప్పించకుండా తన పనులు తాను చేసుకుంటూ ఉద్యోగ బాధ్యత నిర్వహించాలని గుర్తు చేశారు. 29 సంవత్సరాలు ఉద్యోగ జీవితంలో ఎన్నో



ఆటుపోట్లు ఎదుర్కొని ఉన్నత స్థాయిలో పదవి విరమణ పొందడం తమ శాఖకి చాలా గొప్ప విషయం అన్నారు. జీవితంలో కిషోర్ బాబు మరింతగా ఉన్నతంగా స్థిరపడాలని కోరారు.కార్యక్రమంలో కిషోర్ బాబు కుటుంబ సభ్యులు, మిత్రులు శర్మ, ఏపీఆర్ఓ బాబురావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాజిపల్లి కంకర క్వారీలో వ్యక్తి మృతి

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం కాజిపల్లి గ్రామ శివారులోని కంకర క్వారీలో ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది.సిఐ ఎం.రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఎం.శ్రీనివాస్ (30) గత పది సంవత్సరాలుగా కాజీపల్లిలో నివాసం ఉంటూ కంకర క్వారీలో హిటాచి డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. శుక్రవారం యధావిధిగా పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు హిటాచి కంకర క్వారీ గుంతలో పడిపోవడంతో డ్రైవర్ శ్రీనివాస్ కు బలమైన గాయాలయి మృతి చెందాడు. వెంటనే పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు. సి ఐ ఎం.రవీందర్ రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్చెరువు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.క్రాషార్ నిర్వాహకుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా సెంట్ ఆన్స్ పాఠశాలలో స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ వేడుకలు



మిగతా 5లో



# విద్యార్థులు చెడు మార్గాల్లో పయనిస్తే భవిష్యత్తు అంధకారం

## రామాయంపేట ఎంఈఓ శ్రీనివాస్ గుప్తా





రామాయంపేట మేజర్ న్యూస్: విద్యార్థిని విద్యార్థులు సక్రమమైన మార్గంలో పయనిస్తే మంచి ఫలితాలు వస్తాయని, అదే చెడు మార్గంలో ముందుకు వెళ్తే వారి భవిష్యత్తు అంధకారం అవుతుందని రామాయంపేట మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ గుప్తా తెలిపారు. శుక్రవారం నాడు పట్టణంలోని స్థానిక వివేకానంద విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం పాఠశాలకు చేరుకున్న ఎంఈఓ శ్రీనివాస్ గుప్తా సైన్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. ఆయనకు ప్రిన్సిపాల్, విద్యార్థులు స్వాగతం పలికారు. పాఠశాలలో 173 ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఎంఈఓ శ్రీనివాసు మాట్లాడుతూ విద్యార్థులు శ్రమించి ఈ విధంగా ప్రాజెక్టు తయారు చేయడం గొప్ప విషయం అన్నారు. స్థానిక అటవీ శాఖ రేంజర్ విద్యాసాగర్ పాఠశాలలో





విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను సందర్శించి విద్యార్థులకు పలు ప్రశ్నలు సంధించారు. మల్టీక్రాపింగ్, రివర్ క్లీనింగ్, స్మార్ట్ పోల్ సిస్టం, విండ్ ఎనర్జీ వంటి తదితర ప్రాజెక్టులు తల్లిదండ్రులను మరియు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపల్ ఏ.రామ్ కుమార్ మరియు ఉపాధ్యాయ సిబ్బందినీ అలాగే ప్రాజెక్టులు తయారు చేసిన విద్యార్థులను పలు వూరు అభినందించారు.

# వట్టిపల్లి 39 ఆరాధన మహెూత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్: శ్రీ వెంకట కాజా ఆశ్రమం లో శివరాత్రి ఉత్సవాలలో మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పాల్గొన్నారు. క్రాంతి కిరణ్ మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అన్నారు. మానవజన్మలో గురుభక్తి చాల గొప్పది అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ ఓట్లల్లో భాగంగా, తన సొంత నియోజకవర్గం బూతు నం.399.వట్టిపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఎమ్మెల్సీ ఓటు వేసినారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టైలర్స్ డే వేడుకలు

## వేడుకల్లో పాల్గొన్న గూడెం మధుసూదన్ రెడ్డి



పటాన్ చేరు మేజర్ న్యూస్ : కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్న మేరు- దర్జీ కులస్తుల సంక్షేమానికి కృషి చేస్తానని సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి అన్నారు. టైలర్స్ డే సందర్భంగా పటాన్చెరువు మండలం ఇంద్రేశం గ్రామ పరిధిలోనీ దర్జీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

గూడెం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... మేరు కులస్తుల సంక్షేమానికి - గూడెం మైపాల్ రెడ్డి శాసనసభ్యులు, ఇంద్రేశంలో సొంత నిధులతో 200 గజాల స్థలాన్ని కొనుగోలు చేసి అందించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు దర్జీ కులస్తులకు పెద్దపీట వేశారని ఆయన తెలిపారు, భవిష్యత్తులో వారికి అండగా ఉంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్ ,సఫాన్ దేవ్, విజయ్ కుమార్, నర్ర బిక్షపతి, పృధ్వీరాజ్ ముదిరాజ్, చంద్రశేఖర్ అంతిరెడ్డి చంద్రకుమార్ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# యువత తాత్కాలిక ఆనందం కోసం జీవితాలు నాశనం చేసుకోవద్దు : దుబ్బాక సీఐ శ్రీనివాస్

**-గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణ గురించి నార్కటిక్స్ డాగ్స్ అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు.. - గంజాయి ఇతర మత్తుపదార్థాల పై పటిష్టమైన నిఘా ఏర్పాటు -గంజాయి రహిత జిల్లాగా ప్రతి ఒక్కరూ సహకరించాలి**

**- గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు విక్రహిస్తే కఠిన చర్యలు**

దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశానుసారం దుబ్బాక పట్టణంలోని కిరాణా షాపులు పాన్ డబ్బాలు తదితర అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని దుబ్బాక సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్థాలు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్,1908 లేదా దుబ్బాక పోలీసులకు



సమాచారం అందించాలని సూచించారు. దుబ్బాక ఎస్ఐ గంగరాజు ప్రొబిషనరీ ఎస్ఐ నవీన్ పోలీస్ సిబ్బంది రాంజీ తదితరులు పాల్గొన్నారు.

# మసీదుల పరిసర ప్రాంతాలను శుభ్రం చేయండి : కమిషనర్ కు మైనార్టీ నాయకుల వినతి



అందోల్ మేజర్ న్యూస్ : మసీదుల పరిసర ప్రాంతాలను శుభ్రం చేయాలంటూ మున్సిపాలిటీ మైనార్టీ నాయకులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ తిరుపతికి వినతి పత్రం సమర్పించారు. పట్టణంలోని ఐదు మసీదులు ఉన్నాయని, రాబోయే నెల రంజాన్ మాసంలో భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు ఉంటారని, మసీదులో పరిసర ప్రాంతాలలో మురికి కాల్వలను సుబ్రం చేయాలని, రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాల వద్ద పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అర్ఫత్,అలీషా, నవాజ్, మంజూర్, నజీర్ లతో పాటు పలువురు ఉన్నారు.

# రోడ్డుపై చెత్త వేసినందుకు జరిమానా విధింపు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలో రోడ్డుపై చెత్త వేసిన వ్యక్తులను గుర్తించి కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు సానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ జరిమానా విధించారు. జ్యోతి నగర్ లో స్థానికులు రోడ్డుపై చెత్త వేయడం సరైనది కాదని ఇద్దరికి సానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ హెచ్చరించారు. మున్సిపాలిటీని స్వచ్ఛతగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఘటనకు బాధ్యులైన ఇద్దరికి జరిమానా విధించి రసీదు అందజేశారు. కార్యక్రమంలో స్థానికులు పాండు, ముత్యాలు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కోర్టు పరిధిలో ఉన్న భూముల్లో నిర్మాణాలు

## : సర్వే నంబర్ 1064 - అధికారులంతా నిశ్శబ్దం

అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్ పూర్ మండల పరిధిలోని 1064 సర్వే నంబర్ లో నిర్మాణాల జోరు కొనసాగుతున్నవి, హెచ్ఎండిఏ పర్మిషన్ లేకున్నా మున్సిపల్ పర్మిషన్లతో నిర్మాణాల జోరు కొనసాగుతుంటే అధికారులంతా నిశ్శబ్దంగా ఉండడంతో ముక్కున వేలేసుకుంటున్న అమీన్ పూర్ గ్రామస్తులు, పేదోడు భవన నిర్మాణం కట్టాలంటే పర్మిషన్లు ఉన్నాయా లేవా అని కోణంలో ప్రశ్నిస్తున్న అధికారులు- మరి ఎలాంటి పర్మిషన్లు -లేకున్నా,లే అవుట్ ను- మళ్లీ లేఔట్ చేస్తూ ప్లాట్లు విక్రయాలు చేస్తున్న బిల్డర్లపై అధికారుల నిశ్శబ్దం ఎందుకని ప్రశ్నిస్తున్న గ్రామస్తులు, అస్సలు అమీన్పూర్ మండల కేంద్రంలో నారాయణరావు భూములు చాలా మట్టుకు కోర్టు పరిధిలో ఉన్న భూములు అవి,అయినా అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు కోర్టు పరిధిలో ఉన్న భూములల్లో నిర్మాణాలు తక్షణమే ఆపాలంటూ వేడుకుంటున్నారు.



## నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి నీ పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

కౌడిపల్లి మేజర్ న్యూస్: నర్సాపూర్ మాజీ శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డి కి ఇటీవల గుండె ఆపరేషన్ జరిగిన విషయం తెలుసుకొని గుండె శస్త్ర చికిత్స అనంతరం, కోలుకుంటున్న నర్సాపూర్ మాజీ శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డి నీ హైదరాబాదులోని వారి నివాసంలో శుక్రవారం సాయంత్రం మాజీ మంత్రి హరీష్ రావు మరియు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మదన్ రెడ్డి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



## విద్యకు 15 శాతం బడ్జెట్ కేటాయించాలని డిబిఎఫ్ పాదయాత్ర

రామాయంపేట మేజర్ న్యూస్ : ఎన్నికల హామిని నిలబెట్టుకొవాలి. డిబిఎఫ్ జిల్లా సంజీవ్ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో పాదయాత్ర నార్లపూర్ నుండి నిజాంపేట ఎమ్మార్వో కార్యాలయం వరకు డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజివ్ అధ్వర్యంలో చెపట్టిన పాదయాత్ర ను నార్లపూర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. 24- 25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో కేవలం 7 శాతం నిధులు కేటాయించి తమ హామీని తామే తుంగలో తొక్కిందన్నారు. రానున్న బడ్జెట్ లోనైనా ఎన్నికల హామీ ప్రకారం 15 శాతం నిధులు కేటాయించి మాట నిలబెట్టుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కరువై విద్యార్థులు సమస్యల మధ్య చదువులు సాగిస్తున్నారని అన్నారు. అసర్ నివేదిక ప్రకారం 5.4 శాతం పాఠశాలలో టాయిలెట్స్ లేవని 19 శాతం బదులు పాడుబడ్డాయన్నారు. పాఠశాల లో 27శాతం బాలికలకు ముత్రశాలల సౌకర్యం లేవని అసర్ నివేదిక స్పష్టంగా పేర్కొన్నాదన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన అబ్ స్ట్రాక్ నివేదిక ప్రకారం 11.95 శాతం పిల్లలు డ్రాప్ అవుట్ గా మారి బడి బయట ఉన్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన అంతర్జాతీయ మోడల్ స్కూల్ లను ప్రతి మండల కేంద్రంలో ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గురుకులాలకు, సంక్షేమ వసతి గృహాలకు పక్కా భవనాలను నిర్మించాలని



డిమాండ్ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, గురుకులాలలో ,సంక్షేమ వసతి గృహాలలో పౌష్టికాహారం అందించాలని కోరారు. ప్రభుత్వ విద్యాలయంలో నాణ్యమైన ,సమాన విద్యను అందించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను పరిరక్షించాలని కోరారు. బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని డిబిఎఫ్ పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని చేపట్టిందని తెలిపారు. ముఖ్యమంత్రికి విద్యార్థులు తల్లిదండ్రులు పోస్ట్ కార్డు రాసి ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ పాదయాత్ర లో నిజాంపేట మండల నాయకులు డి బి ఎఫ్ బత్తుల కోటేశ్వర్, స్వామి, జగన్, మద్దికుంట నర్సింలు, తోట మీది చంద్రం, బ్యాగరి రాజు, మహమ్మద్ యాకూబ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. ఈ పాదయాత్ర నార్లపూర్ నుండి వెంకటాపూర్, కల్వకుంట,రజాక్ పల్లి మీదుగా నిజాంపేట zphs పాఠశాల మీదుగా తహసీల్దారు కార్యాలయం వరకు 9 కిలో మీటర్ల పాదయాత్ర నిర్వహించి తహసీల్దారు కు వినతిపత్రం అందజేసినారు.నార్లపూర్, కల్వకుంట్ల ఉన్నత పాఠశాలల విద్యార్థులు, రజాక్ పల్లి, నిజాంపేట,ఉపాధ్యాయ , అంబేద్కర్ సంఘాల నాయకులు సంఘిబావం ప్రకటించారు.

## విద్యార్థులు చదువుతోపాటుగా సంస్కారం నేర్చుకోవాలి

### - డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడప వద్దు : రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజా గౌడ్



రామాయంపేట మేజర్ న్యూస్ : సంకల్ప బలం ఉంటే ఏదైనా సాధించవచ్చునని, విద్యార్థులు చదువుతో పాటుగా సంస్కారం అలవర్చుకోవాలని రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజా గౌడ్ తెలిపారు. శుక్రవారం నాడు రామాయంపేట పట్టణంలో ని కళ్యాణి శుభ వేదిక ఫంక్షన్ హాల్ లో స్నేహ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఫారెవెల్ పార్టీ నిర్వహించడం జరిగింది. దీనికి ముందుగా సమావేశంలో అతిథులు జ్యోతి ప్రజ్వలన గావించారు. సమావేశానికి స్నేహ విద్యా సంస్థల చైర్మన్ లయన్ వలిశెట్టిసత్యనారాయణ సభాధ్యక్షుత వహించారు. అనంతరం సిఐ వెంకటరాజా గౌడ్ మాట్లాడుతూ రామయంపేట పట్టణంలో ఉన్న స్నేహ విద్యాసంస్థల్లో చదువుకున్న విద్యార్థులు ప్రస్తుతం మంచి పదవుల్లో ఉన్నారనీ తెలిపారు. రాబోయే పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు తమ సత్తా చాటాలని, ఆడపిల్లలతో పోటీ పడి, మంచి ఫలితాలను సాధించాలని కోరారు. విద్యార్థులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడిపితే నేరమని, సాధ్యమైనంత వరకు దూరముగా ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పాల్గొన్న స్థానిక తహసిల్దార్ రజిని కుమారి మాట్లాడుతూ విద్యార్థులు ఇతరులపై ఆధారపడకుండా తమ స్వశక్తితో పైకి రావాలని కోరారు. ప్రస్తుతం ఆడపిల్లలతో చదువులో పోటీ పడాలని, మంచి ఫలితాలను సాధించడానికి రాత్రింబవళ్లు కృషి చేయాలని ఉద్బోధించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన స్నేహ విద్యాసంస్థల చైర్మన్ మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హాయ్ అమ్ములు ప్రైవేటు కళాశాల లు బాగా పని చేశాయని తెలిపారు, ఆ తర్వాత ఎన్నో ఒడిదుడుకోలతో కళాశాలలు నడుపుతున్నామని, అర్హత కలిగిన విద్యార్థులకు స్కాలర్షిప్లు రాకపోవడంతో కళాశాలలు నడపలేక, అప్పుల పాలవుతున్నమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మెరిట్ విద్యార్థులకు యాజమాన్యం అవార్డు లను అందజేసింది. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో రిటైర్డ్ లైన్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు రాములు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకుడు చో ల్లెటి దయాకర్ రావు యూడిసి రాములు, అజార్ తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న రోజాతో పలువురు పాల్గొన్నారు.

## కాలుష్య డంపింగ్ యార్డ్ పై యుద్ధం

### కాలుష్యం ప్రకృతిని నాశనం చేసే విస్తృత ప్రభావం - ప్రకృతిని కాపాడుతాం, గ్రామస్తులమంతా ఏకమైతాం




గుమ్మడిదల మేజర్ న్యూస్ : గుమ్మడిదల మండలం నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ఫ్యారానగర్ ఫారెస్ట్ లో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ పై యుద్ధం కొనసాగుతూనే ఉంది. గుమ్మడిదల మండల కేంద్రంలోని ప్రజలు నిరాహార దీక్షలు, రాస్తారోకలు, చేయడం జరుగుతుంది. వ్యర్థాల -నిల్వ స్థలాలు,గ్రామాలలో పరిసరాల్లో గందరగోళం చేస్తాయని గ్రామస్తులు మండిపడుతున్నారు, పర్యావరణ కాలుష్యం మరియు ఆరోగ్య -సమస్యలకు కారణం అవుతుంటాయి, డంపింగ్ యార్డ్ ను వెంటనే తొలగించాలి అని గ్రామస్తులు నిరాహార దీక్షలు చేపట్టారు.గుమ్మడిదల మండల ప్రజలు మాట్లాడుతూ... డంపింగ్ యార్డ్ తో పెద్ద సమస్యలు గ్రామాల్లో విస్తరించిపోతుంటాయి, గాజు ప్లాస్టిక్ కెమికల్స్ మరియు మరికొన్ని పర్యావరణ హానికరమైన పదార్థాలు వేయబడతారు, గ్రామాల ప్రజలు పెద్దవారు చిన్న పిల్లలు వాసనలు వల్ల ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారు, వాసనల - కారణంగా వారు శ్వాస -సంబంధిత - చర్మ సంబంధిత సమస్యలు ఎదుర్కొంటారు, వర్షాల సమయంలో జల సంస్కరణ వాగులు మరియు చెరువులు నీరు తీవ్రంగా కాలుష్యానికి గురవుతూ పశు- పక్షులు మరియు చేపలు సవరణను నాశనం చేస్తుంది ఈ కాలుష్య భూతం, ఈ సమస్యలను నివారించడానికి గ్రామస్తులంతా పోరాటానికి సిద్ధమయ్యారు, శుక్రవారం నాడు మెదక్ ఎంపీ రఘునందన్ రావుని కలిసి వినతి పత్రం అందజేశారు, అలాగే మెదక్ ఎమ్మెల్యే రోహిత్ ను కలిసి డంపింగ్ యార్డ్ పై చర్చించారు ఇద్దర్ని కలవడంతో వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే మీ సమస్యకు పరిష్కారం చూపుతామని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల గ్రామాల ప్రజలు యువత తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ డే సంబరాలు



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్ సివి రామన్ గారు 'రామన్ ఎఫెక్ట్' ను కనుగొన్న సందర్భంగా, సైన్స్ టీచర్లు అన్నారం అర్జున్, కుమారస్వామి ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల భౌతిక రసాయన శాస్త్రాలకు సంబంధించిన ప్రయోగాలను విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపెట్టారు .ఈ సందర్భంగా విద్యార్థులు పలు రకాలైన ఎగ్జిబిట్లను ప్రదర్శించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పద్మారెడ్డి గారు మాట్లాడుతూ సైన్స్ అంటేనే తెలుసుకోవడం అని మన జీవితాలతో సైన్స్ ప్రతినిత్యం ముడిపడి ఉందని, విద్యార్థులు కూడా సివి రామన్ ను స్ఫూర్తిగా తీసుకొని బాల సైంటిస్టుగా తయారవ్వాలని ఆకాంక్షించారు. సివి రామన్ సేవలను విద్యార్థులు ఉపన్యాస రూపంలో చక్కగా వివరించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వరయ్య,నరేష్,చంద్రకాంత్, షాదుల్ లు పాల్గొన్నారు.

## టైలర్స్‌ను సన్మానించిన వాసవి క్లబ్ సభ్యులు




కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: టైలర్స్ డే సందర్భంగా వాసవి క్లబ్ ఉమ్మడి కొండపాక మండల అధ్యక్షులు ఉప్పల రాజు ఆధ్వర్యంలో కుకునూర్ పల్లి మండల కేద్రంలో శుక్రవారం సీనియర్ టైలర్ డబ్బేట నర్సింలు,ఆంజనేయులు,కృష్ణ లను ఘనంగా సన్మానించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ, టైలర్స్,నిరుపేద కుటుంబాలను ప్రభుత్వం చేయూత ఇవ్వాలని కోరారు.ఈకార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు పాండు,శివ,రఘువీర్, సహదేవ్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్ర హైస్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట పట్టణంలోని స్థానిక రవీంద్ర ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైన్స్ ఎగ్జిబిషన్ ను నిర్వహించారు. దాదాపు150 ఎగ్జిబిట్లను విద్యార్థులు ప్రదర్శించారు. చంద్రయాన్,మంకీ గన్,కాళేశ్వరం ప్రాజెక్ట్,అగ్ని పర్వతాల నమూనా లాంటి ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ హరికిషన్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో శాస్త్రీయ విజ్ఞానం ప్రతి విద్యార్థికి అవసరమని విజ్ఞాన శాస్త్రాన్ని ప్రతి ఒక్క విద్యార్థి చిన్నప్పటినుంచే అలవర్చుకోవాలని సూచించారు.అనంతరం పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు శ్యామ్ కుమార్, మమత,శిరీషలు పాల్గొన్నారు.

# ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమీక్ష

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి... ఇంటర్ , పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో శు క్రవారం ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. ఇంటర్ , పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులు చూసిరాత మాల్ ప్రాక్టీస్కు పాల్పడకుండా అవసరమైన సిబ్బందిని నియమించాలన్నారు. జిల్లాలో ఇంటర్ పరీక్షలు 54 పరీక్ష కేంద్రాలల్లో , పదో తరగతి పరీక్షలు 122 పరీక్ష కేంద్రాలల్లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి కల్పించాలని, పరీక్ష



కేంద్రాల లో శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సాధించాలని అధికారులకు ఆదేశించారు. పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో 22423 మంది విద్యార్థులు హాజరుతున్నారని తెలిపారు.ఇంటర్ మొదటి సంవత్సరం జనరల్ విభాగంలో పరీక్షలకు 15వేల 984 మంది విద్యార్థులు, ఒకేషనల్ పరీక్షలకు 1681 మొత్తం 17665 మంది విద్యార్థులు, మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరవుతున్నట్లు, ద్వితీయ సంవత్సరం పరీక్షకు జనరల్ విభాగంలో 17,057, ఒకేషనల్ పరీక్షలకు 1431 మొత్తం 18488 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు.పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలవకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల సమయానికి అనుకూలంగా విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ ఆధ్వర్యంలో బస్సులు




నడిపించాలని అధికారులకు సూచించారు. ఇంటర్ పదవ తరగతి పరీక్షా కేంద్రాలలో వైద్య ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఓఆర్ఎస్ ప్యాకెట్లు అత్యవసర మందులను పరీక్ష కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని ప్రతి పరీక్షా కేంద్రంలో ఒక ఏఎన్ఎం ,ఆశా వర్కర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ప్రజల భూమి కూడకుండా ఉండేందుకు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ పరీక్షా సమయాలు అమలులో పరీక్షా కేంద్రాల వద్ద తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖకు కలెక్టర్ సూచించారు.పరీక్షా కేంద్రాలకు సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ స్టేషన్ నుండి పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాల తరలింపు పరీక్ష నిర్వహణ తర్వాత పరీక్షా కేంద్రాల నుండి పోస్ట్ ఆఫీస్ లకు జవాబు పత్రాల తరలింపు పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పోలీసు బందోబస్తు పోలీసు బందోబస్తు నడుమ ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల తరలింపు పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.

అన్ని పరీక్ష కేంద్రాలలో సిట్టింగ్ స్క్వాడ్స్, డిపార్ట్మెంటల్ అధికారులతో పాటు , ఫ్లయింగ్ స్క్వాడ్, జిల్లా అధికారులు పరిష కేంద్రాలను తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సంజీవ్ రావు, ట్రైనీ కలెక్టర్ మనోజ్ ,డి ఆర్. ఓ పద్మజ రాణి, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, ఇంటర్మీడియట్ అధికారి గోవిందరాం, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కృత్రిమ మేధా ద్వారా ఉత్తమ భవిత ( ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్)

## : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...విద్యార్థుల్లో కృత్రిమ మేధా ద్వారా ఉజ్వలమైన భవిష్యత్తు ఉందన్నారు శుక్రవారం నర్సాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను సందర్శించారు .పాఠశాలలో కృత్తిమ మేధా కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో అభ్యసనా సామర్థ్యాలు పెంపుకై పిల్లలు చదవడం రాయడం సంబంధించి కృత్రిమ మేధా (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) కార్యక్రమం పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేసి ఈ ల్యాబ్ లో కుత్రిమ మేధా సాఫ్ట్వేర్ను పొందుపరిచి విద్యార్థిని, విద్యార్థులు చదవడం రాయడం ఇటువంటి సామర్థ్యాలు పెంపొందించుటకై నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.కృత్రిమ మేధతో విద్యార్థులు ఎలా ఆలోచిస్తున్నారో అర్థం చేసుకోగలిగే లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ను కూడా నిర్మించవచ్చని చెప్పారు.కృత్రిమ మేధా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అమలు చేసే విధానం దీనికి కావలసిన వసతులు సమీకరించుకుని జిల్లాలోని 06 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలైన తూప్రాన్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మనోరాబాద్ మండలం కాళ్ల కళ్ళు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నర్సాపూర్ నంబర్ -02 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, హవేలీ ఘన్పూర్ మండలం బూరుగుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నిజాంపేట్ మండల్ పరిషత్ ప్రాథమిక పాఠశాల, మాసాయిపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేసిన ఆరు పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేసుకుని మానిటరింగ్ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.



# నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి నీ పరామర్శించిన ప్రముఖులు



కౌడిపల్లి మేజర్ న్యూస్: నర్సాపూర్ మాజీ శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డి కి ఇటీవల గుండె ఆపరేషన్ జరిగిన విషయం తెలుసుకొని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, పిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి హైదరాబాదులోని ఎమ్మెల్యే క్వార్టర్స్లో ఉన్న నివాసానికి శుక్రవారం సాయంత్రం వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి తో పాటు ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు , డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి , మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజనేయులు గౌడ్ మరియు ఇతర నాయకులు కూడా పరామర్శించడం జరిగింది. ఈ సంద్భంగా పరామర్శించిన ప్రముఖులు మదన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని గురించి తెలుసుకున్నారు. అలాగే, త్వరితగతిన కోలుకుని ప్రజాసేవలో మరింత క్రియాశీలంగా పాల్గొనాలని ఆకాంక్షించారు.

# తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

## : సీఎం రేవంత్ రెడ్డికి టీయూఎఫ్ ఆధ్వర్యంలో పోస్టుకార్డులు



చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల : తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు అందే అశోక్, అంబటి అంజయ్య, బండోజు భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం టీయూఎఫ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి కి చేర్యాల పోస్ట్ ఆఫీసు నుంచి పోస్టుకార్డులు పంపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర సాధన కోసం ఎంతో మంది ఉద్యమకారులు కేసులు పాలై జైలు జీవితాలు గడిపి ఆర్థికంగా ఎంతో నష్టపోయారని, ఉద్యమకారుల పరిస్థితిలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీ మేరకు ఉద్యమకారులకు 25 వేల రూపాయల పింఛన్, 250 గజాల ఇంటి స్థలం, ఉద్యమ కారులకు గుర్తింపు కార్డు, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 లోపు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో ఉద్యమకారులు ఎండీ. జహురద్దీన్, తౌట రమేష్, గజ్జల సురేందర్, మ్యాక యాదయ్య, అంజయ్య, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యలో రాణించాలి

## ఎమ్మెల్యే సతీమణి పట్లోళ్ల.అనుపమ రెడ్డి




నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని వాగ్దేవి జూనియర్ కళాశాల మరియు ఆచార్య జయశంకర్ డిగ్రీ కళాశాలలో ఆధ్వర్యంలో 11వ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం పురస్కరించుకుని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సతీమణి అనుపమ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థినులు కేవలం చదువు పై మాత్రమే శ్రద్ధ చూపించాలని ప్రేమ పేరుతో మోసపోయి చక్కని భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని, మిమ్మల్ని కనిపెంచిన తల్లిదండ్రుల ఆశలను అదేవిధంగా మీకు విద్యా బుద్ధులు నేర్పిన గురువుల ఆశయాలను వమ్ము చేయకుండా బంగారు భవితకు మార్గం వేసుకోవడానికి ఇదే సరైన సమయం అని కళాశాల విద్యార్థిని విద్యార్థులకు చక్కని మార్గదర్శనం చేసారు అదే విధంగా ఈ కార్యక్రమానికి డీ16 విన్నర్ రాజ్ కుమార్ మరియు రంజిత్ లు విచ్చేసి తమ ప్రదర్శన చే విద్యార్థులను అలరించారు తదనంతరం విద్యార్థుల ఆటపాటలు, ఆనంద సందోహాలు ఆచార్యుల అనుగ్రహ భాషణాల మధ్య ఈ నాటి వార్షికోత్సవ వేడుకలు వైభవంగా ముగిశాయి.ఈ కార్యక్రమంలో వారి వెంట కళాశాల బృందం ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓక్లె స్కూల్లో ఇంటర్నేషనల్ సైన్స్ డే



చేర్యాల/మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఓక్లే ఇంటర్నేషనల్ స్కూల్లో పాఠశాల ప్రిన్సిపల్ ప్రియాంక రెడ్డి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ సైన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డెంటల్ వైద్యులు సంతోష్, పాఠశాల డైరెక్టర్ వైవి రావు, యాదగిరి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ప్రాజెక్టులు చేసి ప్రదర్శించిన విద్యార్థులను వారు అభినందించి అప్రిశేషన్ సర్టిఫికెట్ లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు ఉజ్వల భవిష్యత్ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శివరాణి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో సైన్స్ దినోత్సవ వేడుకలు

## సరళమైన భాషలో యోచిస్తే ఉత్తమ పరిష్కారాలు : వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ కృష్ణ ఎల్లా

పటాన్ చేరు మేజర్ న్యూస్ : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం రుద్రారం గీతం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన వేడుకకు ముఖ్య అతిథిగా డాక్టర్ కృష్ణ ఎల్ల పాల్గొన్నారు. డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ... సరళమైన భాషలో సైన్స్ గురించి ఆలోచిస్తే ప్రపంచానికి ఉత్తమ పరిష్కారాలను కనుక్కుంటారని పద్మభూషణ్ అవార్డు గ్రహీత ప్రఖ్యాత భారతీ- య శాస్త్రవేత్త వ్యవస్థాపకుడు వ్యాక్సిన్ ఆవిష్కర్త డాక్టర్ కృష్ణ తెలిపారు. తన లోతైన అవగాహన అనుభవాల ద్వారా గీతం విద్యార్థులతో పాటు జంట నగరాల్లోని 10 ప్రముఖ కళాశాల నుంచి వచ్చిన 550 మందితో పాటు



పరిశోధనలకు కూడా స్ఫూర్తినిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా నాలుగు బిలియన్లకు పైగా వ్యాక్సిన్ మోతాదులు పంపిణీ చేయడంతో పాటు అనువాద పరిశోధనకు



ఆయన చేసిన కృషి ప్రపంచ ఆరోగ్య సంరక్షణను మార్చడంతో పాటు లక్షలాది మంది జీవితాలను సానుకూలంగా ప్రభుత్వ చేస్తుంది అనడంతో ఆసియాశక్తి ప్రపంచవ్యాప్తంగా నాలుగు బిలియన్లకు పైగా వ్యాక్సిన్ మోతాదులు పంపిణీ చేయడంతో పాటు అనువాద పరిశోధనకు ఆయన చేసిన కృషి ప్రపంచ ఆరోగ్య సంరక్షణను మార్చడంతో పాటు లక్షలాది మంది జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేస్తుంది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతం అధ్యక్షుడు ఎం భరత్, వీరేందర్ సింగ్, చౌహాన్ ,చంద్రశేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి : పోలీస్ కమీషనర్.అనురాధ

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: అధికారులకు, సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తినా ఎల్లప్పుడూ అండగా ఉంటామని పోలీస్ కమీషనర్ అనురాధ అన్నారు. సిద్దిపేట్ కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘంగా విధులు నిర్వహిస్తూ శుక్రవారం రోజున పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు.మంజూర్ హుస్సేన్, యెల్లు కృష్ణారెడ్డి పదవీ విరమణ పొందడం తో సిపి అభినందించి సన్మాన పత్రం మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సర్వీస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేయడం జరుగుతుందన్నారు. ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేస్తు రిటైర్డ్ మెంట్



బెనిఫిట్ పత్రాలు అందచేశారు. సిద్దిపేట పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని అన్నారు.ఈ సమావేశంలో పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారుల విధి



నిర్వహణలో ఎదురైయిన అనుభవాను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు" అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. అత్యవసరం అయినప్పుడు రిటైర్డ్ అయిన పోలీస్ అధికారుల సేవలు వినియోగించుకుంటారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పూర్ణచందర్, ధరణి కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్, తెలంగాణ రాష్ట్ర పోలీసు ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, సిసి నితిన్ రెడ్డి, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపవద్దు

చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల మండలకేంద్రంలో మద్యం సేవించి వాహనం నడిపిన వాహనదారులకు ఈరోజు చేర్యాల సర్కిల్ కార్యాలయంలో ఆవరణలో చేర్యాల సిఐ శ్రీను కౌన్సెలింగ్ నిర్వహించారు.మద్యం సేవించి వాహనాలు నడపవద్దు. మీకు ప్రమాదం, మీ ఎదుటి వారికి కూడా ప్రమాదం ఒక్క రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా కృంగదీస్తుంది రోడ్డు ప్రమాదం చిన్నదైనా పెద్దదైనా చాలా పర్యవసానం పెద్దగా ఉంటుంది చేర్యాల సర్కిల్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన వ్యక్తులు వివిధ ప్రాంతాల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని బ్రీత్ ఎనలైజర్ తో చెక్ చేయగా మద్యం సేవించి ఉన్నట్లు రిపోర్ట్ రాగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 28 మంది వాహనదారులకు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా చేర్యాల సీఐ శ్రీను, మాట్లాడుతూలి మద్యం సేవించి వాహనాలు నడపడం వద్దనే ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని మీరు మీ కుటుంబ సభ్యులను భార్య పిల్లలను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలని సూచించారు.మరియు ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం రోడ్డు పైకి వస్తుందని, యజమాని లేని కుటుంబం చిన్నాభిన్నం అయిపోతుందని, మరియు ఎట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. వాహనాలు నడిపే




సమయంలో హెల్మెట్ తప్పక ధరించాలని సూచించారు. రాంగ్ రూట్లో ప్రయాణించవద్దని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే వారికి కూడా ఇన్సూరెన్స్ వర్తించదని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి వాహనాలు నడపాలని, తెలిపారు.వాహనం నడిపేటప్పుడు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే వాహనాలు నడపాలని, నడిపే వాహనానికి ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్, సర్టిఫికెట్ తప్పకుండా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మద్యం సేవించిన వారితో ఈరోజు నుండి మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయించారు. కౌన్సెలింగ్ వచ్చిన 28 మందిని విడతలవారీగా కోర్టుకు పంపించడం జరుగుతుందని తెలిపినారు.ఈ కార్యక్రమంలో ప్రొబిషనరీ ఎస్ఐ మానసా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ కళాకారులకు డప్పుల పంపిణీ




మద్దూర్/మేజర్ న్యూస్ : మండలంలోని అర్జున్ పట్ల గ్రామంలో గల ఎమ్మార్పీఎస్ డప్పు కళాకారులకు గ్రామస్తులు మంతపూరి భూమయ్య గౌడ్ శుక్రవారం డప్పులను బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబ్బు కళాకారులను ప్రోత్సహిస్తూ వారి ఎదుగుదలకు తమ వంతు కృషిగా డప్పులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అనంతరం డప్పులు పంపిణీ చేసిన భూమయ్య గౌడ్ ని ఎమ్మార్పీఎస్ నాయకులు డప్పు కళాకారులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి, చేర్యాల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సింగపాక బాబు, చర్యల మార్కెట్ కమిటీ డైరెక్టర్ సింగపాక కుమార్, మాజీ సర్పంచ్ డప్పు బాలయ్య, మాజీ ఎంపిటిసి కుల పెద్దమనిషి సింగపాక కనకయ్య, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సింగపాక రవి, కుల పెద్ద మనుషులు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పౌరుల హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు




మద్దూర్/దూల్మిట్ట మేజర్ న్యూస్: భారత రాజ్యాంగం పౌరులకు ప్రసాదించిన హక్కులకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ అన్నారు. మద్దూరు మండల కేంద్రంలో పాటు దూల్మిట్ట మండలంలోని తోర్నాల గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై షేక్ మహబూబ్ మాట్లాడుతూ పౌర హక్కులకు విగాథం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరు అంటరానితనం నిషేధించాలని కులమత బేధాలు లేకుండా చూడాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ విజయ్ కుమార్, ఆర్ ఐ లు రమేష్, రవీందర్, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, సిద్దేశ్వర్, జూనియర్ అసిస్టెంట్ రాజకుమార్ రెవెన్యూ సిబ్బంది గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విహాన్ రామ్ కి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్




మద్దూర్/మేజర్ న్యూస్: మండలంలోని హనుమ తండా కి చెందిన అంతర్జాతీయ పర్వతారోహకుడు మాస్టర్ జాటోత్ విహాన్ రామ్ (వయస్సు 9 ) కి మౌంట్ కిలిమంజారో(5,685m),ఆఫ్రికా మరియు మౌంట్ పాతాల్సు(4,250m ) ,హిమాచల్ ప్రదేశ్ విజయవంతంగా అధిరోహించినందుకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు లభించిందని విహాన్ రామ్ తండ్రి తిరుపతి నాయక్ తెలిపారు. చిన్న వయస్సు లో గొప్ప విజయాలు సాధిస్తున్న బాలుడిని తల్లి తండ్రులు,గ్రామస్తులు , రాజకీయ ప్రముఖులు అభినందించారు. భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించి గ్రామానికి,రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# సెంట్ ఆన్స్ పాఠశాలలో స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ వేడుకలు

సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలోని సెంట్ ఆన్స్ పాఠశాలలో స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ వేడుకలు ఘనంగా నిర్వహించిన యాజమాన్యం. స్కూల్ ప్రిన్సిపాల్ మరియు కరాస్పండెంట్ అంథోనిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు %ణ=%.కూనవేణు గోపాల కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన వేణు మాట్లాడుతు విద్యర్తులు చదువుతో పాటు అన్ని రంగాలలో ముందు ఉండాలని సూచించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేసి విద్యార్థులను చెతన్యపరుస్తున్న ప్రిన్సిపాల్ అంథోనిరెడ్డికి ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్ అన్స్ స్కూల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తల్లిదండ్రులు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పూర్వవైభవం రానున్న గురుపాదగుట్ట శివాలయం

**-గతమెంతో ఘనం... ప్రస్తుతం మళ్లీ ఆదరణకు నోచుకోనున్న శివాలయం**

**-నేటినుండి ఉత్సవాలు ప్రారంభం - ఈ నెల 2న కల్యాణోత్సవం, బండ్ల ఊరేగింపు**

పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : ఒకవెలుగు వెలిగి నిత్యపూజలందుకున్న పెద్దశంకరంపేట పట్టణానికి సమీపంలో ఉన్న గురుపాదగుట్టపై గల శివాలయం నిరాదనకు గురై ప్రస్తుతం మళ్లీ పూర్వవైభవం రానున్నడంతో పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అలనాడు ఎంతో పేరు ప్రఖ్యాతిలు గడించిన ఈదేవాలయం దూపదీప నైవేద్యాలకు నోచుకోకుండా పోవడంతో పట్టణానికి చెందిన ఆలయ ధరకర్త బల్రాం సంగమేశ్వర్ ముందుకువచ్చి 35 ఏళ్లుగా శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని పునర్నిర్మాణం చేసి ఆలయానికి పూర్వవైభవం తీసుకవస్తున్నాడు. దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ ఆలయం ఇప్పటి వరకు శిథిలావస్థలో ఉంది. గత 35 ఏళ్ల క్రితం ఇక్కడి శివాలయం వద్ద మహాశివరాత్రి సందర్భంగా జాతర, బండ్ల ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగాయి. కాలక్రమేనా ఆలయం శిథిలావస్థకు చేరుకుంది. ఆలయం, పక్కనే ఉన్న మండపం, ఆంజనేయ ఆలయం, నూతనంగా నిర్మిస్తున్న నగేంద్రుడు, నవగ్రహ ప్రతిష్ట, ద్వజస్థంబ ప్రతిష్ట కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. 35 ఏళ్ల తర్వాత శివరాత్రి ఉత్సవలను వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మార్చి 1న పుణ్యాహ వచనం, రుద్రాభిషేకం, ఆకుల పూజ, అన్నపూజ, ఈనెల 2న పార్వతీ, పరమేశ్వరుల కల్యాణోత్సవం, బండ్ల ఊరేగింపు, అమ్మవారికి ఓడిబియ్యం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కట్టమైసమ్మ గురుపాదగుట్ట ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మళ్లీ ఈఆలయం పునరుద్ధరణ కావడంతో ఈఏడాది ఉత్సవాలు వైభవంగా నిర్వహించెందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు గుజ్జరి కనకరాజు తెలిపారు...

**ఆలయ చరిత్ర పూర్వీకుల కథనం** ప్రకారం దాదాపు మూడు దశాబ్ధాల క్రితం పట్టణంలో బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న జంగమయ్యకు పరమేశ్వరుడిని ప్రసన్నం చేసుకోవాలనే ఆలోచన వచ్చింది.

పెద్దశంకరంపేట పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న అటవీ ప్రాంతంలో జంగమయ్య తపస్సు చేయాలనుకున్నాడు. ఈ అటవీ ప్రాంతంలోనే చెరువు ఉండటంతో ప్రతీరోజు స్నానమాచరించి ఒకగుట్టపై జంగమయ్య పరమేశ్వరుడిని ప్రసన్నం చేసుకోవడం కోసం తపస్సుచేశాడు. ఓ షావుకారు ఒక శివాలయం ధ్యానం కోసం ఓమండపాన్ని నిర్మించారు. ఆ విధంగా శివాలయం నిర్మితమవుతున్న సమయంలో జంగమయ్య (గురుపాదప్ప) గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్లో ఉన్న తనబంధు వ0ర్గాన్ని



ఆలయ నిర్మాణం విషయం తెలిసి పిలుపించుకున్నారు. శావార్చన కోసం నిరుపేద జంగమయ్యను పూజారిగా నియమించి ధూపదీప నైవేద్యం కోసం కొంత డబ్బు కెటాయించారు. గురుపాదప్ప ఆరోగ్యం క్షీణిస్తుండటంతో ఆలయ న్విహణను ఆయన కుమారుడు హిమగిరి మహరాజ్కు అప్పగించి ఆయన అక్కడే జీవసమాధి చేసుకున్నారు. ఈసమయంలో పెద్దశంకరంపేటను పాలిస్తున్న రాణిశంకరమ్మ ఈప్రాంతాన్ని సందర్శించి ఇక్కడి నుండి పట్టణంలో ఉన్న రాణి శంకరమ్మ గడికోటకు సొరంగమార్గం ఏర్పాటు చేసుకుంది. పేరుగాంచిన గురుపాదప్ప ఆలయంలో ప్రతీ శివరాత్రికి ఉత్సవాలు, తిరునాళ్లు, జాతర ఉత్సవాలు నిర్వహించేవారు. ఆ పిమ్మట ఈఆలయం రానురాను మరుగున పడటంతో పట్టించుకునేవారు కరువయ్యారు.

**గురుపాదగుట్టకు పూర్వవైభవం :** సుమారు 35 సంవత్సరాల క్రితం మరుగున పడ్డ జాతర, బండ్ల ఉత్సవాలు ఈ సంవత్సరం నిర్వహించెందుకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ముందుకువచ్చారు. అధ్యాత్మిక నిలయమైన గురుపాదగుట్ట దేవాలయంతో పాటు కట్టమైసమ్మ ఆలయం ఉండటంతో ప్రజలు ఆదివారం విందు బోజనాలు ఎక్కువ సంఖ్యలో చేసుకుంటారు. ఈ ప్రాంతంలో ప్రజల కొంగుబంగారమైన కట్టమైసమ్మ తల్లి కొలువై ఉండటంతో పట్టణ ప్రజలు, శుక్ర, ఆది, మంగళ వారం విందు భోజనాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటారు. ప్రతి ఆదివారం వందలాది మంది దూరప్రాంతాల నుంచి మొక్కలు చెల్లించుకుంటున్నారు.

**దేవాలయానికి దారి :**పెద్దశంకరంపేట నుంచి రేగోడ్ వెళ్లే రహదారిలో పట్టనానికి రెండు కిలోమీటర్ల దూరంలో గురుపాదగుట్ట కమాన్వద్ద దిగి ఒక్క పర్లాంగ్ నడుచుకంటే వెళ్లాలి. ఇక్కడ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని పలువురు కోరుతున్నారు.

# ఇంటి పన్నులు కట్టండి గ్రామ అభివృద్ధికి సహకరించండి



కొండాపూర్ మేజర్ న్యూస్: గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఇంటి పన్నులు కట్టాలని ఇంటింటికి తిరిగి గ్రామ కార్యదర్శులు పన్నులు వసూలు చేస్తున్నారు. సకాలంలో అందరూ సహకరించి ఇంటి పనులు కట్టాలని గ్రామపంచాయతీకి ఆదాయం ఆదాయం పెరగడం వల్ల గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించిన వాళ్ళు అవుతారని గ్రామపంచాయతీ కార్యదర్శులు కటకం శ్రీనివాస్. నర్సమ్మ తెలిపారు. అందుబాటులో లేనివారు ఆన్లైన్లో కూడా ఇంటి పన్నులు చెల్లించవచ్చని అన్నారు.

# ఘనంగా పౌరహక్కుల దినోత్సవం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నగరం తండా గ్రామంలో శుక్రవారం ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. గ్రామంలో అంటరానితనం,జోగిని వ్యవస్థ, రెండు గ్లాసుల పద్ధతి బాణామతి, మూఢనమ్మకాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఇమాద్, గ్రామ కార్యదర్శి మహమ్మద్ ఆరిఫ్ ఉస్సేన్,హెడ్ కానిస్టేబుల్ ఉస్సేన్ కానిస్టేబుల్ సోహెల్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పలు పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండల పరిధిలోని పలు పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు.. పేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సైన్స్ కు సంబంధించిన ఎగ్జిబిట్లను మండల విద్యాధికారి వెంకటేశం పరిశీలించారు.. సర్ సివి రామన్ ఆయన చేసిన సేవలు గురించి వివరించారు.. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మంజీరా విద్యాలయంలో ఘనంగా సైన్స్ దినోత్సవం

రామాయంపేట మేజర్ న్యూస్: రామాయంపేట పట్టణంలోని మంజీరా విద్యాలయంలో శుక్రవారం నాడు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సైన్స్ దినోత్సవ%శీ% సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక మండల విద్యాధకారి శ్రీనివాస్ మాట్లాడారు. కాగా డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ రాజీ రెడ్డి సైన్స్ ఎగ్జిబిషన్ నీ ప్రారంభించారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ నేటి బాలలలో ఎంతో విజ్ఞానం దాగి ఉందని, వీరే రేపు కాబోయే శాస్త్రవేత్తలని, ఇప్పుడు ప్రతిదీ ఇది ఎలా వచ్చింది? ఏ విధంగా పనిచేస్తుంది అనేటువంటి ఆలోచనలతో ఉన్న వారు రేపు కాబోయే శాస్త్రవేత్తలు అవుతారని చెప్పారు. తరగతి గది



పుస్తకాలలో చదువుకున్నటువంటి విషయాలను నిత్య జీవితంలో ఏ విధంగా ఉపయోగించాలో నేర్చుకుంటారు.అలానే సైంటిఫిక్ థింకింగ్ ఎలా చేయాలో ఉదాహరణలతో వారు వివరించారు.విద్యార్థిని విద్యార్థులు 280 సైన్స్ ఎగ్జిబిట్లను లను ప్రదర్శించారు. ఇందులో భాగంగా %ూ×% రోబో, చంద్రయాన్ -3 , చంద్రమండలం, ఎర్త్ క్వేక్ అలారం ఫైర్ ఇంజన్,హైడ్రాలిక్ కార్ ,చేనేత పనివారు బీడీ కార్మికులు దారమును చేతితో చుట్టడానికి బదులుగా హైడ్రాలిక్ మిషన్ ద్వారా చుట్టడం చూపరులను ఆకట్టుకుంది . టాకింగ్ రోబో ,డయాలసిస్ సిస్టం, డిఎన్ఏ పరీక్ష మైక్రోస్కోప్ పరీక్ష హ్యాండ్ వాష్, , రాకెట్ లాంచర్, డయాలసిస్ చేసే విధానం , కత్తిరించే మిషన్లు ,రైలు ప్రమాదాల నివారణ , ట్రాఫిక్ సిగ్నల్స్, ,పర్యావరణ కాలుష్యం ని నియంత్రించే ప్రదర్శనలు విద్యార్థులు ప్రదర్శించారు. పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ కుమార్ మాట్లాడుతూ సైన్స్ గురించి వివరించారు ఎప్పుడు ,ఎక్కడ ,ఎలా అనే ప్రశ్నలతో అనేక విషయాలు తెలుసుకోవచ్చని, గాలి నీరు, నిప్పు ఇవి లేనిదే మానవ మనుగడ లేదని కాలుష్యం లేకుండా చూసుకోవాలని





ప్లాస్టిక్ నివారించాలని చెప్పడం జరిగింది .కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి మాట్లాడుతూ మంజీరా పాఠశాలలో ప్రతి సంవత్సరము జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.విద్యార్థుల యొక్క ఆలోచనలు రేకెత్తించడం కోసం వారిలో ఎంతోమంది బాల శాస్త్రవేత్తలు ఉన్నారని, వారే రేపటి తరాలలో ఎన్నో ఆవిష్కరణలు చేసి గొప్పగా అవుతారని ఆశిస్తున్నామన్నారు. తక్కువ ఖర్చు మరియు విద్యుత్ ఆదా చేస్తూ సైకిల్ తో వాషింగ్ మిషన్ మధ్యతరగతి వారికి ఉపయోగపడేటటువంటి విధంగా తయారు చేయడం జరిగింది. ఇది అందర్నీ ఆకట్టుకోవడం జరిగింది మరియు సైకిల్ తిప్పుతూ మొబైల్ ఛార్జింగ్ అయ్యేటటువంటి విధంగా ఒక విద్యార్థి తయారు చేయడం జరిగింది. వీళ్ళందర్నీ చూసి నిజంగానే వీళ్లంతా బాల శాస్త్రవేత్తలని రేపటి తరాలకు వీరే గొప్ప శాస్త్రవేత్తలై తల్లిదండ్రులకు పాఠశాలకు గ్రామానికి మండలానికి జిల్లాకు పేరు తీసుకొచ్చేటటువంటి వారవుతారు అని విద్యార్థులను అభినందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి ప్రిన్సిపల్ సురేష్ కుమార్ ,సుధాకర్, , శ్రీశైలం,సాగరిక రమ్య , శ్రీనీత అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా జన గణనతో పాటు కులగణన చేపట్టాలి

- రాజకీయ నాయకులు, బిసి సంఘాల నేతలు, బిసి మేధావులు డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిజంగా బిసి బిడ్డ అయితే దేశ వ్యాప్తంగా జన గణనతో పాటు కులగణన చేపట్టాలని పలువురు రాజకీయ నాయకులు, బిసి సంఘాల నేతలు, బిసి మేధావులు డిమాండ్ చేశారు. తద్వారా జనాభా ప్రతిపాదికన చట్టసభలతో పాటు విద్యా, ఉద్యోగల్లో రిజర్వేషన్లు అమలు చేసి దశబద్దాల కాలంగా సామాజికంగా ఆర్థికంగా వెనకబాటుకు గురవుతున్న బిసి వర్గాల ప్రధాని ఓ బిసి బిడ్డగా న్యాయం చేయాలన్నారు. బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూంభవన్ దేశ జన గణనలో కుల గణన, బిసిలకు చట్ట సభల్లో 50శాతం రిజర్వేషన్లు, జనాభా ప్రతిపాదిక స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, ప్రొఫెసర్ మురళి మనోహర్, ప్రొఫెసర్ ప్రభాంజన్ యాదవ్, వృత్తి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ , బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్, బత్తుల సిద్దేశ్వర్, బిసి టైమ్స్ సూర్యారావులు ప్రసంగించారు. దేశ జన గణనలో బిసి కులగణన , బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు జనభా ప్రతిపాదికన నిధులు, తదితర డిమాండ్ల సాధన కోసం రానున్న కాలంలో అన్ని బిసి సంఘాలు, శక్తులు, వక్తులు, ఐక్య కార్యచరణగా ఏర్పడి ఉద్యమాలను నిర్మించేందుకు ముందుకు రావాలని ఈ రౌండ్ టేబుల్ సమావేశం బిసిలందరికీ పిలుపునిస్తూ తీర్మానించింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు స్వాగతం పలికగా, ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి వందన సమర్పణ చేశారు. ఈ రౌండ్ సమావేశంలో రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బొడ్డుపల్లి కృష, చింతకింది కుమార స్వామి, ఎల్. శ్రవ, ఏశాల అశోక్, కల్లెం కృష్ణ, కె.ప్రమీల, దీటి నరసయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. ఉత్పత్తి కులాలైన బిసిల వెనకబాటు తనం అంతం కావాలంటే వారికి సామాజికంగా , ఆర్థికంగా రాజకీయంగా ప్రభుత్వాలు చేయూతను అందించాల్సిన అవసరముందన్నారు. ఇందుకు ఏకైక మార్గం జనాభా దమాషా ప్రకారం బిసిలకు చట్టసభలతో పాటు విద్య , ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించడంతో పాటు ఆర్థింగా వారిని బలోపేతం చేసేందుకు బడ్జెట్ సైతం వారి జనాభా ఎంతో అంతా వాటా ఇవ్వాల్సిందేనన్నారు. వీటిని సాధించేందుకు జరిగే ప్రతి పోరాటంలో సిపిఐ పార్టీ ప్రత్యేక్షంగా, పరోక్షంగా సంపూర్ణ మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు. అంతేకాకుండా బిసి రిజర్వేషన్, ఎస్ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలకు సనాహ్నాలు చేస్తోందని తెలిపారు.
అజీజ్ పాషా మాట్లాడుతు ... బిసి సమస్యల సాధన కోసం సిపిఐ పలు సందర్భాల్లో పార్లమెంట్ పాటు ప్రత్యేక్ష ఉద్యమాల ద్వారా ప్రభుత్వాల ఒత్తిడి తెచ్చామన్నారు. బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ..రాష్ట్రంలో బిసిల అభ్యున్నతి కోసం ఏర్పాటు చేసి బిసి కార్పొరేషన్లు పూర్తిగా నిర్వీర్యం చేశారని తెలంగాణ వృత్తి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు.
మాజీ ఐఏఎస్ చిరంజీవులు మాట్లాడుతూ..
దేశంలో రిజర్వేషన్లు కేవలం 50 శాతం మాత్రమే ఉండాలని భారత రాజ్యాంగంలో ఎక్కడ పొందు పర్చలేదని, దేశ ప్రజలకు సమ న్యాయం చేయలేని సుప్రీం కోర్టు ఈ పరిధిని విధించిందని,బిసిలంతా ఏకమైతే ఈ గీత ఇట్టే చెరిగిపోతుందని ఇందుకు అందరూ సంసిద్దంకావాలని చిరంజీవులు కోరారు. మొదటి నుంచి కూ బిజెపి బిసిల పట్ల ద్వంద విధానాలను పాటిస్తు తీవ్ర అన్యాయం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ కులం ఏమిటి అని, పదే పదే బిజెపి నేతలు ప్రశ్నించడం పట్ల ఎద్దేవా చేశారు. దేశ వ్యాప్తంగా కుల గణన చేపడితే రాహుల్ గాంధీ కులం ఏమిటో ఇటే తెలిసిపోదా అని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రశ్నించారు. రాజకీయ లబ్ది కోసం కాకుండా దేశంలో ఉన్న 70 కోట్లమంది బిసిల కోసం ఆలోచించాలని హితువు పలికారు.

# కాలనీలలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి : కార్పొరేటర్ సునీతయాదవ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కాలనీలలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆమె డివిజన్ పరిధి లోని ఆర్ కె హెచ్ కాలనీలో పర్యటించారు. కాలనీలో ఇటీవల నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... సిసి రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటిస్తూ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని ఆమె సూచించారు. జల మండలి, విద్యుత్, హార్టికల్చర్ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఆమె సూచించారు. ప్రజ లకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా రోడ్డు వేయాలని



కార్పొరేటర్ కోరారు. ఈ కార్య క్రమంలో కాలనీ సెక్రటరీ సుదర్శన్ రావు, కాలనీవాసులు సుజాత, శ్రీవల్లి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 2న మహిళా శక్తి మహా కుంభ్, మహిళా దినోత్సవ వేడుకలు

## లవ్ ఫర్ కవ్ ఛైర్మన్ జస్మత్ పటేల్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా శక్తి మహాకుంభ్, మహిళా దినోత్సవ వేడుకలను సికింద్రాబాద్‌లోని గుజరాతీ పాఠశాలలో మార్చి 2న నిర్వహిస్తున్నట్లు లవ్ ఫర్ కవ్ ఛైర్మన్ జస్మత్ పటేల్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం హైదర్ గూడ , ఎన్ఎస్ఎస్ భవనంలో లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఇతర సభ్యులతో కలిసి మాట్లాడారు. మహిళా దినోత్సవం సందర్భంగా గో సేవ, సనాతన సేవ, ఆరోగ్య సేవ మొదలైన రంగాలలో పనిచేస్తున్న మహిళలను గోరత్న, మహిళా రత్న, వైద్య రత్న, సమాజ రత్న అవార్డు. లు ప్రదానం చేస్తామన్నారు. జంట నగరాలలోని అన్ని మహిళా సంస్థలు, సుందర్ కంద్ మండల్, రామాయణ మండల్, జాగ్రన్ మండల్, కిట్టి ప్రాపర్టీ గ్రూప్ సంస్థలను ఈ వేడుకలకు ఆహ్వానించినట్లు తెలిపారు. 2న వేదిక వద్ద నిర్వహంచే గో ఉత్పత్తుల ప్రదర్శనలో మహిళలకు ఉచిత స్టాళ్లు అందించ బడతాయన్నారు. పాల్గొనే మహిళలకు లక్కీ డ్రా ద్వారా 100 మంది విజేతలకు వెండి నాణేలు ప్రదానం చేస్తామన్నారు. స్టాళ్ల కోసం పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు కే.లక్ష్మణ్, చెన్నూరు ఎమ్మెల్యే జి.వేవిక్, సినీ నటుడు సుమన్, మిస్ ఇండియా-24 సుధా జైన్, సమాజ సేవకురాలు కాజల్ ఇందుస్థాని, శిల్ప కథకర్ హాజరు అవుతారని చెప్పారు. ఈ సమావేశంలో ఆర్.కే.జైన్, రిదేష్ జాగిర్దార్, జైన్ రత్న మీనా ముఖర్జీ పాల్గొన్నారు.

# సబ్ ప్లాన్ నిధులు ఏమయ్యాయి ముఖ్యమంత్రీ : డాక్టర్. పబ్బతి శ్రీకృష్ణ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు

హైదరాబాద్ / మేజర్ న్యూస్ : ఎన్నో యేండ్లు పోరాటం చేసి సాధించికున్న,ఎస్సి, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల ను ప్రభాత్వాలు దేనికీ విడుదల చేస్తలేరో ముఖ్యమంత్రి తెలంగాణా ఎస్సి ప్రజలకు చెప్పాలని రేవంత్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామని డా. పబ్బతి శ్రీకృష్ణ డిమాండ్ చేసారు. దళితులకు రావాల్సిన మా నిధులు మా ఉద్యోగాలు ఇవ్వాల్సి వస్తుందనే ఉద్దేశం తోకాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణ అంశాన్ని తెరమీదకు తెచ్చి తన పని తాను చేసుకుంటా పోతూ, మా నిధులు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు వాడుకుని, నిధులు ఉద్యోగాలు ఇవ్వడం లేదని పబ్బతి మండిపడ్డారు.చాలా మంది విద్యార్థులు తమ చదువు అయిపోయిన తరువాత తమకు రావాల్సిన సర్టిఫికెట్స్ తీసుకోవడానికి అప్పులు చేయాల్సిన దురదృష్టం మన రాష్టం లో రావడం శోచనీయం. కనుక ఎస్సి ఎస్టీ విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజులు వెంటనే విడుదల చేయాలనీ అలాగే ఎస్సి కార్పొరేషన్ కు ప్రభుత్వం నిధులు కేటాయించాలని పబ్బతి శ్రీకృష్ణ తెలంగాణా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# భాష్యం పాఠశాలలో ఆకట్టుకున్న విద్య, వైజ్ఞానిక ప్రదర్శన

## విద్యార్థులను అభినందించిన భాష్యం రామక్రిష్ణ, సి.ఇ.ఓ చైతన్య



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురంలోని భాష్యం పాఠశాలలో శుక్రవారం విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన జరగింది. కార్యక్రమంలో భాగంగా భాష్యం హై స్కూల్, లిటిల్ చామ్స్ కు చెందిన విధ్యార్దులు ఆర్గానిక్ ఫామింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలెజెన్స్, సైబర్ క్రైమ్, 21 ఫస్ట్ సెంచరీ స్కిల్స్, చంద్రయాన్, మినీ మూవీ, సెల్ఫ్ రిలేవెన్స్ మొదలైన వాటిని ప్రదర్శించారు. భాష్యం విద్యా సంస్థల చైర్మన్ రామకృష్ణ, సిఇ.ఓ చైతన్యలు విధ్యార్దుల ప్రతిభను చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా భాష్యం జోనల్ ఇన్‌చార్జ్ అంకమరావు విచ్చేసి విధ్యార్దులు చేసిన మోడల్స్‌ను తిలకించి అభినందించారు. విధ్యార్దులను ప్రోత్సహించిన ఆధ్యాప బృందాన్ని అంకమరావు అభినందిస్తు విధ్యార్దులు ఉత్తమ పౌరులు ఎదగడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని సూచించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రిన్సిపాల్ సుజాత, లిటిల్ ఛాంప్స్ ప్రిన్సిపాల్ హేమంతలక్ష్మిలు పాల్గొని విధ్యార్దులను అబినందించారు.

# శ్రీ రామ్‌నగర్ కాలనీలో పర్యటించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్‌నగర్ కాలనీ వాసుల కోరిక మేరకు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి శుక్రవారం కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. కాలనీలో రోడ్ల నిర్మాణానికి 27 లక్షల రూపాయల నిధులు మంజూరు కావడంతో అట్టి రోడ్లను పరిశీలించారు. కాలనీలో వీధి దీపాల సమస్య, కరెంటు స్థంబాల సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు కార్పోరేటర్‌కు విన్నవించారు. స్పందించిన కార్పోరేటర్ మాట్లాడుతూ దశల వారిగా కాలనీలో సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు సాగుతానని , రెండు మూడు రోజుల్లో రోడ్ల నిర్మాణం పనులు ప్రారంభం కావడం జరుగుతుందని తె లిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి, ట్రెజరర్ రవీందర్‌రెడ్డి, మల్లారెడ్డి, ఉపేందర్‌రెడ్డి, పుప్పాల్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, రాధాక్రిష్ణ, కృష్ణారెడ్డి, లక్ష్మినారాయణ, నాగమణి, బిజెపి డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు ముత్యాలు, రాజేందర్‌రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెవైఎం కార్యదర్శి పవన్‌కుమార్, డివిజన్ బిజెవైఎం కార్యదర్శి సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య నాగోల్ పాఠశాలలో ఘనంగా సైన్స్ ఎక్స్ పో

- నమూనాలు తిలకించి విద్యార్థులను అభినందించిన ఏ.జీ.యం సతీష్
- విద్యార్థులను ఉన్నతులుగా తీర్చి దిద్దడమే శ్రీ చైతన్య లక్ష్యం
- శ్రీ చైతన్య ప్రన్సిపాల్ గోదాదేవి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃజాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగోల్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం సైన్స్ ఎక్స్ పో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ సైంటిఫిక్ సర్వీసెస్ టెక్నికల్ ఆఫీసర్ కె. ప్రీతిరెడ్డి హాజరై ఎక్స్ పోను ప్రారంభించారు. ఈ సందర్భంగా విధ్యార్దులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులను పరిశీలించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. శ్రీ చైతన్య జోనల్ ఏ.జీ.యం టి సతీష్ మాట్లాడుతూ శ్రీ చైతన్య యాజమాన్యం విధ్యార్దులను శాస్త్ర, సాంకేతిక రంగాలలో బాగా ప్రోత్సహిస్తుందన్నారు. విధ్యార్దులు ప్రదర్శించిన పలు రకాల సైన్స్ మోడల్స్ , ఎగ్జిబిట్స్‌ను చూసి రీజినల్ ఇన్‌చార్జ్ వెంకట్‌రెడ్డి, కో ఆర్డినేటర్ రఘువంశీ, ప్రీ ప్రైమరీ జోనల్ కో ఆర్డినేటర్ కామేశ్వరి లు విధ్యార్దులను అభినందించారు. ప్రిన్సిపాల్ గోదాదేవి మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం పై దృష్టి కేంద్రీకరించే విధంగా విధ్యార్దులను ఉన్నత స్థానాలకు తీసుకువెళ్లే విధంగా తీర్చి దిద్దడమే శ్రీ చైతన్య ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.జీ.యం టి. సతీష్, ఆర్.ఐ వెంకట్‌రెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ రఘువంశీ, ప్రైమరీ కో ఆర్డినేటర్ కామేశ్వరి, ప్రిన్సిపాల్ గోదాదేవి, డీన్ చైతన్య, సి ఇన్‌చార్జ్ శ్రీ ధర్, ఏ.ఓ క్రాంతి బాబు, ప్రైమరీ ఇన్‌చార్జ్ సుధారాణి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ సురేఖ, ఉపాధ్యాయులు పాల్గొని ప్రతిభ సాధించిన విధ్యార్దులు వారి తల్లిదండ్రులను అభినందించారు.

# కళ్యాణం కమనీయం

## కన్నుల పండుగగా ఉమామహేశ్వరుల పరిణయం - తిలకించి పులకించిన భక్తులు



మర్కుక్ మేజర్ న్యూస్: ఉమామహేశ్వరుల బ్రహ్మోత్సవాల్లో భాగంగా శివపార్వతుల కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించి తిలకించిన భక్తజనం పులకించిన అంగడికిష్టాపూర్ గ్రామస్తులు సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం అంగడికిష్టాపూర్ గ్రామంలో ఉమామహేశ్వరుల బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం శివపార్వతుల పరిణయ మహోత్సవం అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు ముక్కోటి దేవతల ఆశీస్సులతో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య భక్తుల నిరాజనాలతో ఆదిదంపతుల కళ్యాణ మహోత్సవం అంబరాన్నింటింది అంతకుముందు గ్రామ మాజీసర్పంచ్ లక్ష్మీ రాములు గౌడ్, మాజీఎంపీటీసీ నరేందర్, ఆలయ చైర్మన్ శ్రీనివాస్ ల దంపతుల ఆధ్వర్యంలో ఉమామహేశ్వరులు ఆలయం నుండి కళ్యాణ మండపానికి డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా దేవతామూర్తుల పట్టు వస్త్రాలు తలంబ్రాల బియ్యం కట్న కానుకలు తీసుకొచ్చి ఆది దంపతులకు సమర్పించారు. కళ్యాణా అనంతరం భక్తులకు గ్రామస్తుడు ర్యాకల నర్సింలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు భక్తులకు అసౌకర్యం కలవకుండా గ్రామ మాజీ సర్పంచ్ ఆలయ చైర్మన్ బ్రహ్మోత్సవాల నిర్వాహకుల మరియు ఉమామహేశ్వరుల ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు . కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మెదక్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, మాజీఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, గణేష్ పల్లి మాజీసర్పంచ్ మంజుల శ్రీరాములు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ మేట్టయ్య, గ్రామస్తులు మాధవ రెడ్డి, దుద్దుడ నర్సింలు , చారి, ఆంజనేయులు, స్టార్ యూత్ సభ్యులు రుక్మారెడ్డి, మహిపాల్ రెడ్డి,సురేష్ గౌడ్, రాము గౌడ్, ఉమామహేశ్వర ట్రస్టు సభ్యులు బ్రహ్మోత్సవాల నిర్వాహకులు గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు ఇచ్చిన హామీలు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ నెరవేర్చాలి

## రాయికోడ్ మండలం. బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు. కర్చల్ దాడువై పవన్ కుమార్

రాయికోడ్, మేజర్ న్యూస్: రంజాన్ మాసం సమీపిస్తున్న సందర్భంగా బీఆర్ఎస్ యువనాయకుడు. కర్చల్ దాడువై పవన్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ, రాయికోడ్ మండలంలోని అన్ని గ్రామల ప్రార్థన మందిరాలు ఉన్నవి, అన్ని ప్రాంతాల్లో కూడా మంచినీటి సరఫరా సానిటేషన్ మరియు డ్రైనేజ్ వ్యవస్థను, విద్యుత్ అంతరాయం లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలని బీఆర్ఎస్ యువనాయకుడు. పవన్ కుమార్ అధికారుల్ని ఆదేశించి కోరుతున్నారు. ప్రతి గ్రామంలో ఈద్గా మసీదులు ఏర్పాటు చేయడం జరిగిందని అవి ఎప్పటికప్పుడు పరిశీలించి పండగ వస్తేనే పట్టించుకోవడం లాంటిది కాకుండా పక్క ప్రణాళిక ద్వారా ఎప్పుడైనా సరే వారికి అనుకూలంగా ఉండే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులకు కోరుతున్నారు. ఎన్నికల కంటే ముందు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం ప్రార్థన మందిరాలకు ఉచిత విద్యుత్ అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటి కూడా 14 నెలలు గడిచిన వారికి అందజేయలేదని తక్షణమే వారికి ఉచిత విద్యుత్ అందించాలని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని పవన్ కుమార్ పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మస్జిద్ లో పనిచేసే ఇమామ్ మోజమ్ లకు నెలసరి వేతనం అందజేసేవారు కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వారి వేతనాన్ని ఆపివేయడం జరిగిందని తక్షణమే



వారందరి కూడా వేతనాన్ని అందించాలని. రాయికోడ్ మండలం బీఆర్ఎస్ యువనాయకుడు. కర్చల్ దాడువై పవన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈయొక్క కార్యక్రమంలో కర్చల్ గ్రామం. ముస్లిం మత పెద్దలు ఉమ్మర్ ఖాన్. జరత్ ఖాన్. సయ్యద్ బషీర్. మైబల్లి పటేల్. దూదేకుల బాబు. అమీర్. గూడుసాబ్. ఇస్మాయిల్. దూదేకుల ఇమామ్. దూదేకుల నయీమ్. మామిడిపల్లి మాజీ ఎయంసి. చైర్మన్ నజీర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఐసీసీ తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌ను కలిసిన నీలం మధు

పటాన్ చేరు మేజర్ న్యూస్ : గాంధీభవన్ వేదికగా జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న నీలం మధు శ్రేణులకు దిశానిర్దేశం చేసిన నూతన ఇంచార్జ్.. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఏఐసీసీ నూతన ఇన్చార్జిగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన మీనాక్షి నటరాజన్ ను మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటేస్టేడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం గాంధీ భవన్ లో జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో నీలం మధు పాల్గొని నూతన ఇంచార్జ్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీ నుంచి రైలు లో హైదరాబాద్ చేరుకుని గాంధీభవన్ కు వచ్చిన ఆమెకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కార్పొరేషన్ చైర్మన్లు, పీసీసీ సభ్యులతో కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఏఐసీసీ నూతన ఇన్చార్జి గా నియమితులైన మీనాక్షి నటరాజన్ నేతృత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ లో యువతకు పెద్ద పీఠ వేస్తున్నారని



తెలిపారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒకరికి కాంగ్రెస్ లో గుర్తింపు ఉంటుందనడానికి మీనాక్షి నటరాజన్ నియామకం ఉదాహరణగా ఆయన అభివర్ణించారు.

# పంటలకు అవసరమైన మోతాదులోనే యూరియా వాడాలి: ఎడిఎ పుణ్యవతి

కౌడిపల్లి మేజర్ న్యూస్: రైతులు పండించే పంటలకు అవసరమైన మోతాదులోనే యూరియాను వాడాలనీ ఎక్కువ వాడకం ద్వారా అగ్గి తెగులు సోకే అవకాశం ఉందని ఎడిఎ పుణ్యవతి శుక్రవారం నాడు మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల తనిఖీలో భాగంగా పేర్కొన్నారు. ఈ సంద్భంగా మాట్లాడుతూ మండలంలో యూరియా తగినంతగా నిలువలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కానీ డీలర్లు ఉద్దేశపర్వకంగా యూరియా కొరత కృత్రిమంగా సృష్టించ వద్దని తెలిపారు. అలాగే ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే యూరియా ఎరువులను విక్రయించాలని అన్నారు. ఒకవేళ ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధికంగా విక్రయించిన వారి లైసెన్స్ లను రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీలో ఏడీఏ తో పాటు మండల వ్యవసాయ అధికారి స్వప్న జాదేవ్ ఉన్నారు.



## చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి : ఎస్సై శంకర్



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్ అన్నారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట లోని అంబేద్కర్ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన కల్పించారు.. ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పేట ఆర్ ఐ రమేష్.. పోలీసులు అంబేద్కర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల సైన్స్ ప్రయోగాలు

మిరుదొడ్డి,మేజర్ న్యూస్ :జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున మండల కేంద్రంలోని విజ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రయోగాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. శాస్త్రవేత్తల కృషి ఫలితమే నేడు అనుభవిస్తున్న విలాసవంతమైన జీవన పయనమని పాఠశాల కరస్పాండెంట్ సత్తు సుజాత మాట్లాడుతూ అన్నారు .రాళ్ల రాపిడితో నిప్పును పుట్టించిన దశ నుంచి ఈనాటి రాకెట్ యుగం వరకు మార్పులన్నీ వైజ్ఞానిక రంగం విజయాల ఫలితమేనని చెప్పారు.







ప్రఖ్యాత భారతీయ శాస్త్రవేత్త సర్ సి వి రామన్ 'ఎఫెక్ట్' ఆవిష్కరించి నేటికి 95 వసంతాలు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సర్ చంద్రశేఖర వెంకటరామన్ కోల్కతాలోని ఇండియన్ అసోసియేషన్ ఫర్ ది కల్టివేషన్ ఆఫ్ సైన్స్ ప్రయోగశాలలో పనిచేస్తున్నప్పుడు చేసిన "రామన్ ఎఫెక్ట్" ఆవిష్కరణను గుర్తుచేసుకునేందుకు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. ఈ ఆవిష్కరణకుగాను ఆయనకు 1930లో నోబెల్ బహుమతి లభించిందన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం నాడు, దేశవ్యాప్తంగా ఇతివృత్త ఆధారిత సైన్స్ కమ్యూనికేషన్ కార్యకలాపాలు నిర్వహించబడతాయని తెలిపారు. మొదటి వేడుక ఫిబ్రవరి 28, 1987న జరిగిందని ,ఇది తరతరాలకు స్ఫూర్తినిచ్చే సంప్రదాయానికి నాంది పలికిందన్నారు. ఈ సంవత్సరం ఇతివృత్తం "వికసిత్ భారత్ కోసం సైన్స్ %ఉ% ఇన్నోవేషన్లో గ్లోబల్ లీడర్షిప్ కోసం భారతీయ యువతకు సాధికారత కల్పించడం" ఇది కాక "రామన్ ఎఫెక్ట్" వంటి శాస్త్రీయ విజయాలను గౌరవించడం మరియు యువ మనస్సులలో ఆవిష్కరణలను ప్రేరేపించడం ఈ దినోత్సవ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుతారి ఆంజనేయులు, ఇంచార్జీ ప్రిన్సిపాల్ మంచాల సంపత్ కుమార్, ఉపాధ్యాయులు తిరుమల రాణి, బాల మని, మంగ,తార,స్వప్న తో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో అకాడమిక్ ఫెయిర్

### -అలరించిన విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన -విద్యార్థులకు సైన్స్ పట్ల అభిరుచి ఏర్పడుతుంది : పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్

సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలోని నారాయణ ఉన్నత పాఠశాలలో అకాడమిక్ ఫెయిర్ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి విద్యాసాగర్, జోనల్ డీజీఎం వల్లి కుమార్, ఎస్ఐ నర్సింలు, విపిలు తేజశ్వి, ఏఓ అజయ్, సంతోషి, ఉపాధ్యాయ బృందం ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. వైజ్ఞానిక, సామాజిక, భాషలకు సంబంధించిన వివిధ రకాల ప్రయోగాలను, నమూనాలను, రూపొందించి ప్రదర్శించి వివరించారు. విజ్ఞాన సంబంధింత అంశాలలో పౌరకుటుంబం, గ్రహాల గమనం, రక్త పరీక్షలు, రక్త పోటు పరీక్షించడం, సామాజిక అంశాలలో మాక్ ఎలక్షన్, భాషకు సంబంధించి కవిసమ్మేళనం నమూనాలలో ప్రేమ్ మందిర్ తదితర అంశాలు అందరిని ఆకట్టుకున్నాయి. అతిథులు, విద్యార్థుల తల్లిదండ్రులు అన్ని అంశాలను చూసి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లక్ష్మణ్ మాట్లాడుతూ... ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్డులలో సృజనాత్మకత, పెంపొందడమే కాకుండా సైన్స్ పట్ల అభిరుచి ఏర్పడుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థి, విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై యాదగిరి, జెడ్పీఓలు కనకరాజు, రాధిక, వనిత, పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్, ఎడి జి. అశోక్, విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.